

# సూర్య

సోమవారం 12 డిసెంబర్ 2011 - పేజీలు 20


# ఉల్లాసంగా...ఉత్సాహంగా

- పాటలతో అలరించిన శ్రావణ భార్గవి
- వసతి హౌసింగ్ గెట్ టు గెదర్‌లో ఉద్యోగులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిన మహానగరాల్లో ఉద్యోగులు యంత్రాల్లా పనిచేస్తున్నారు. సమయంతో పని లేకుండా పరుగులు తీస్తున్నారు. ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆఫీసులో పని ఒత్తిడి..తరువాత ఫ్యామిలీ టెన్షన్ అంటూ లైఫ్‌ను చాలా బోరింగ్‌గా గడిపేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో తమ ఉద్యోగులకు కాసింత ఉల్లాసాన్ని కలిగించేందుకు హైదరాబాద్‌లోని వసతి హౌసింగ్ ఫ్యామిలీ ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో గెట్ టుగెదర్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత శ్రావణ భార్గవి తన పాటలతో హోరెత్తించారు. తనకెంతో పేరు తీసుకువచ్చిన పాటలతో పాటు టాలీవుడ్ పాటలను పాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉద్యోగుల మధ్య సఖ్యతతో పాటు టెన్షన్ దూరం చేసేందుకు నిర్వహించినట్లు కంపెనీ సిఈఓ రవీందర్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ వసీమ్‌లు తెలిపారు.



